వార్తాప్రభ
VARTHA PRABHA 26-10-24-min-6
26 Oct 2024

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు




ఇబ్రహీంపట్నం అక్టోబర్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):- స్థానిక ఆర్కే కాలేజీలో సైబర్ నేరాలపై శుక్రవారం నాడు విజయవాడ సైబర్ ఎస్సై శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు ఇలాంటి వాటి పట్ల మరింత జాగ్రత్తగా మెలగాలని కోరారు. వివిధ రకాల ప్రేరేపిత మెసేజ్ లు, యాప్ల ద్వారా సైబర్ నేరగాళ్ళు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తారని వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తమ ప్రమేయం లేకుండా జరిగే లావాదేవీలకు సంబంధించి వివరాలు ఎవరికీ బహిర్గతం చేయరాదని, అనుచిత కాల్స్ మరియు మెసేజ్ లకు ఎలాంటి స్పందన ఇవ్వరాదని తెలిపారు. నిరక్షరాస్యత కలిగిన తమ పరిసర ప్రాంత వాసులందరికీ కూడా విద్యార్థులు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎస్ ఫణీంద్ర, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.